క్లుప్తంగా

పట్టభద్రులు ఓటుకు దరఖాస్తు చేసుకోండి

కొణిజర్ల: ఖమ్మం, వరంగల్, నల్లగొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఎన్నికల నిమిత్తం పట్టభద్రులు ఓటు కోసం దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ తఫజుల్ హుస్సేన్ బుధవారం ఒక ప్రకటనలో కోరారు. మండలంలో 2,500 పాత పట్టభద్రుల ఓట్లు ఉండగా ప్రస్తుతం 720మంది ఆన్‌లైన్‌లో దరకాస్తు చేసుకున్నారన్నారు. బూత్ లెవల్ అధికారులు పరిశీలిస్తున్నారన్నారు. ఫిబ్రవరి 6లోగా 2020కి పూర్వం డిగ్రీ ఉత్తీర్ణులు అయిన వారంతా తప్పక దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఆర్థికసాయం

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు నంద్రు ఏసుదానం ఇటీవల మృతి చెందగా బుధవారం బాధిత కుటుంబ సభ్యులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి రూ.32,500 ఆర్థిక సాయం, 50 కేజీల బియ్యం అందజేశారు. సర్పంచ్ జంగా పుల్లారెడ్డి, సొసైటీ చైర్మన్ శీలం అక్కిరెడ్డి, నాయకులు యన్నం పిచ్చిరెడ్డి, వేమిరెడ్డి వెంకటరెడ్డి, రామిరెడ్డి, ఉపాధ్యాయులు మర్రి భూమయ్య, తదితరులున్నారు.

రూ.వెయ్యికే రూ.20 లక్షల బీమా

తల్లాడ: సేవింగ్ అకౌంట్ ఉన్న వారు వెయ్యి రూపాయలకే రూ.20లక్షల బీమా పొందే అవకాశం ఉందని ఎస్‌బీఐ బ్రాంచి మేనేజర్ ఇబ్రహీం తెలిపారు. బుధవారం ఆయన ఎస్‌బీఐ బ్రాంచి సమావేశంలో మాట్లాడుతూ.. పీఎంజేఎస్‌ఐ పథకంలో చేరి రూ.436 చెల్లించి రూ.2 లక్షల బీమా పొంద వచ్చన్నారు. ఇది సహజమరణానికి కూడా వర్తిస్తుందన్నారు. మరో రూ.20 చెల్లిస్తే రూ.2 లక్షల ప్రమాద బీమా, శాశ్వత అంగవైకల్యంకు లక్ష రూపాయలు బీమా ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. రూ.1446 చెల్లించి రూ.24 లక్షల ప్రమాద బీమా ఏడాది వరకు పొందవచ్చన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

సత్తుపల్లి: ఫిబ్రవరి 11,12వ తేదీల్లో ఖమ్మంలో జరిగే తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టీపీటీఎఫ్) రాష్ట్ర ద్వితీయ విద్యావైజ్ఞానిక మహాసభల పోస్టర్లు, కరపత్రాలను బుధవారం సత్తుపల్లిలో సంఘం బాధ్యులు ఆవిష్కరించారు. మండల బాధ్యులు ఐ.వెంకటేశ్వరరావు, లక్ష్మణ్, రవీందర్‌రెడ్డి, సోమయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

చింతకాని: ఫిబ్రవరి 11,12 తేదీల్లో ఖమ్మంలో జరగనున్న టీపీటీఎఫ్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని టీపీటీఎఫ్ మండలాధ్యక్షుడు టి.మల్లికార్జున్‌రావు తెలిపారు. మండల పరిధిలోని నాగులవంచ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర మహాసభల పోస్టర్‌ను బుధవారం ఆవిష్కరించారు. మండల ప్రధాన కార్యదర్శి చెన్నకేశవరెడ్డి, జలీల్‌పాషా, జానిమియా, మధుకర్‌రెడ్డి, శ్రీనివాసరావు, అబ్దుల్ ఖాదర్, కుమారస్వామి, గోవిందరెడ్డి, నాగార్జున్, రత్నకుమారి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

కారేపల్లి: మండల పరిధిలోని చీమలపాడు, భాగ్యనగర్‌తండా సబ్‌స్టేషన్ పరిధిలోని 33కేవీ విద్యుత్ లైన్ మరమ్మతుల దృష్ట్యా గురువారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ విజయ్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ఆలయానికి టైల్స్ వితరణ

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెం శివారులో నిర్మించిన బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్, శ్రీ జగదాంబ దేవాలయానికి అదే గ్రామానికి చెందిన తేజావత్ కోటి గురుస్వామి గ్రానైట్, టైల్స్ వితరణగా అందజేశారు. ఈ సందర్భంగా బుధవారం ఆలయ కమిటీ సభ్యులను ఆయనను సత్కరించి అభినందించారు. చైర్మన్ మోతియా, రామారావు, సీతారాములు, బాణోతు సైదులు, హరిప్రసాద్, కవిడ మురళి, రమేష్ పాల్గొన్నారు.

గ్రామంలో బెంచీలు..

పెనుబల్లి : మండల పరిధిలోని యడ్లబంజర్ గ్రామంలో సప్తపది లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం సిమెంట్ బెంచీలు వితరణగా అందజేశారు. క్లబ్ సభ్యులు శీలం మాధవరెడ్డి, జిల్లా చైర్ పర్సన్ లయన్ ఎస్‌కె.అబ్దుల్ సలాం, ప్రెసిడెంట్ పోట్రు వెంకటేశ్వరరావు, సెక్రటరీ లయన్ సుంకర సత్యనారాయణ, ట్రెజరర్ పొన్నగంటి వినాయక ప్రసాద్ పాల్గొన్నారు.

ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి

ఎర్రుపాలెం: మండలంలోని గ్రామాల్లో గృహ అవసరాలకు విద్యుత్ వినియోగించే ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు తమ తమ కుల ధ్రువీకరణ పత్రాలను స్థానిక ఎరుపాలెం, మామునూరు విద్యుత్ సబ్‌స్టేషన్‌ల కార్యాలయాల్లో సత్వరమే అందజేయాలని విద్యుత్ ఏఈఈలు జి.అనూష, ఆర్.శ్రీనివాసరావులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వినియోగదారులు ప్రతీ నెల 101 యూనిట్ల లోపు బిల్లుల చెల్లింపు నుంచి మినహాయింపు పొందవచ్చని తెలిపారు.

పరిశ్రమలే శాపమా..

అన్నారుగూడెం రైతుల భయాందోళన

- మొదట్లో బల్క్ డ్రగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు, ఆందోళనలతో మూసివేత
- గత నెలలో ట్యాబ్లెట్ల తయారీ పేరుతో మరో ఫ్యాక్టరీ...
- అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని దాడులు
- మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్నారనే అనుమానంతో సీజ్


ఇటీవల అధికారులు సీజ్ చేసిన ఫ్యాక్టరీ

తల్లాడ: పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ సేకరించిన ఆ భూములు నేడు లక్ష్యాన్ని సాధించలేకపోతున్నాయి. రైతుల వద్ద నుంచి ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్‌కు తీసుకున్న భూములు రైతులకు శాపంగా మారాయి. మండలంలోని అన్నారుగూడెం రెవెన్యూ గ్రామంలో 2006లో అన్నారుగూడెం పరిసర గ్రామాల రైతుల వద్ద నుంచి 42 ఎకరాలు భూమిని సేకరించారు. అప్పట్లో ఇక్కడ కాటన్ పార్క్, టెక్స్ టైల్స్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలనే తలంపుతో పరిశ్రమల శాఖాధికారులు స్థలం సేకరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరకే ఆ భూములను రైతులు అప్పగించారు. రైతుల వద్ద నుంచి తీసుకున్న భూములు ఆ తర్వాత ఇండస్ట్రియల్ అధికారులు ప్రభుత్వం నుంచి పరిశ్రమలు నెలకొల్పక పోగా ప్రేవేటు వ్యాపారులకు ధారాదత్తం చేశారు. దీంతో అక్కడ ప్రైవేటు జిన్నింగ్ మిల్లులు, కోల్డ్ స్టోరేజీలు, జీడి పప్పుల ఫ్యాక్టరీ, టింబర్ డిపో వంటివి వెలిశాయి.

ఏది పెట్టినా వివాదమే..

అన్నారుగూడెం కాటన్‌పార్క్ స్థలంలో మొక్క పోచమ్మ దేవాలయం రోడ్డులో ఏర్పాటు చేసిన డ్రగ్ ఫ్యాక్టరీ మరో వివాదానికి తావిచ్చింది. మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్నారనే సమాచారం రావడంతో ఆ ఫ్యాక్టరీపై దాడులు చేసి ప్రస్తుతానికి సీజ్ చేశారు. 2009లోనే ఇక్కడ డ్రగ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయడంతో పరిసర గ్రామాల నుంచి తీవ్ర వ్యతిరేకత వచ్చింది. అప్పట్లో ఆ ఫ్యాక్టరీ వల్ల కాలుష్యం పెరిగి పంట పొలాలకు నష్టం వాటిల్లుతుందనీ భావించి రైతులు ఆందోళనలు చేయడంతో ఫ్యాక్టరీనీ మూసి వేశారు.

అనుమతులు లేకుండా మరో ఫ్యాక్టరీ..

గతంలో పలుమార్లు ఆందోళనలు చేయగా మూసివేసిన ఫ్యాక్టరీ స్థానంలోనే ట్యాబ్లెట్ల తయారీ పేరుతో మరో ఫ్యాక్టరీ ఏర్పాటైంది. గత డిసెంబరులో నూతన యాజమాన్యం ఎలాంటి అనుమతులు లేకుండానే ఫ్యాక్టరీలో మందుల తయారీనీ ప్రారంభించింది. అయితే ఇక్కడ మాదక ద్రవ్యాలను తయారు చేస్తున్నారనే సమాచారంతో డ్రగ్స్, పోలీస్ అధికారులు పక్షం రోజుల క్రితం దాడులు నిర్వహించారు. దీంతో ఫ్యాక్టరీలో ఉన్న ట్యాబ్లెట్లు, ఫౌడర్ ప్యాకెట్లను స్వాధీనం చేసుకొని సీజ్ చేశారు. ట్యాబ్లెట్లు, పౌడర్ ప్యాకెట్లను స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఇక్కడ మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్నారనే అనుమానంతో శాంపిల్స్‌ను హైదరాబాద్‌లోని ఎఫ్ఎస్ఎల్‌కు పంపించారు. ఎఫ్ఎస్ఎల్ నుంచి రిపోర్ట్స్ రావాల్సి ఉంది. ప్రస్తుతం ఆ ఫ్యాక్టరీని డ్రగ్ అధికారులు సీజ్ చేశారు.

స్థానికుల్లో ఆందోళన..

మొదటి నుంచి ఇక్కడ ఫ్యాక్టరీలపై వ్యతిరేకత వస్తున్నట్లుగానే మళ్లీ మాదకద్రవ్యాల కలం కలం రేపుతోంది. ఇటీవల అధికారులు ఉదయం నుంచి రాత్రి వరకు దాడులు నిర్వహించడంతో ఈ ప్రాంత వాసుల అనుమానం బలపడింది. మాదక ద్రవ్యాలు తయారు చేస్తున్నారనే నెపంతో ఫ్యాక్టరీపై దాడులు చేసి కొన్ని ట్యాబ్లెట్లు, ఫౌడర్‌ను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించడంతో స్థానికుల్లో భయాందోళన నెలకొంది. ఇదే నిజమైతే ఈ ప్రాంతంలోని యువత మాదక ద్రవ్యాలకు మరింత బానిసలవుతారని, వారి జీవితాలు ఆగమవుతాయని తల్లిదండ్రులు భయపడుతున్నారు. ఏదీ ఏమైనా ప్రభుత్వం దీనిపై కఠినంగా వ్యవహరించి వారి భయాందోళనలకు స్వస్తి పలకాలని స్థానికులు కోరుతున్నారు.

బోర్లు విషం చిమ్ముతున్నాయి..



ఫ్యాక్టరీ వదిలే వ్యర్థాలతో భూగర్భజలం పూర్తిగా కలుషితం అవుతోంది. ఫ్యాక్టరీ చుట్టుపక్కల ఉన్న భూముల్లో రైతులు బోర్ల నుంచి నీరు బదులు విషపదార్థాలు వస్తున్నాయి. నీటి కాలుష్యంతో పాటు భూసారం పూర్తిగా దెబ్బతింది. దీని ప్రభావం మా తర్వాతి తరాలపై కూడా పడుతుంది. స్థానిక నాయకుల అండ లేనిదే ఈ ఫ్యాక్టరీలు పెట్టరు. పచ్చదనం హరించక ముందే అధికారులు స్పందించి అలాంటి ఫ్యాక్టరీలపై చర్య తీసుకోవాలి

– సుంకర రాజకృష్ణ వంశీ, అన్నారుగూడెం

అనుమతివ్వొద్దు..



కాటన్ పార్క్ కోసం రైతుల వద్ద నుంచి సేకరించిన వ్యవసాయ భూముల్లో విషతుల్యమైన ఫ్యాక్టరీలకు అనుమతివ్వకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. ఆ ఫ్యాక్టరీల వల్ల రైతులకు నష్టం జరుగుతుంది. కాలుష్యం, రసాయనిక వ్యర్థాలు సమీపంలోని పొలాలకు చేరి పంటలు దెబ్బతింటాయి. పంటలు కూడా విష ప్రభావంతో నష్టపోతాయి. రైతులకు ఉపయోగపడే వాటికి ప్రాధాన్యం ఇవ్వాలి. మాదక దవ్యాల పేరుతో నూతనంగా ఏర్పాటు చేసిన డ్రగ్స్ ఫ్యాక్టరీపై కఠిన చర్యలు తీసుకోవాలి.

– సూదా కృష్ణయ్య, రైతు, అన్నారుగూడెం

కఠిన చర్యలు తీసుకోవాలి..



రైతులకు నష్టం చేసే ఫ్యాక్టరీలను ఏర్పాటు చేసే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి. గతంలో సైకా కెమికల్స్ ఫ్యాక్టరీకి వ్యతిరేకంగా పోరాటాలు చేయగా ఆ ఫ్యాక్టరీని మూసి వేశారు. తిరిగి అదే స్థలంలో మరో ఫ్యాక్టరీని నూతన యాజమాన్యం మందుల ఫ్యాక్టరీని ఏర్పాటు చేశారు. ఈ ఫ్యాక్టరీపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి.

– ఆపతి వెంకటరామారావు, అన్నారుగూడెం

క్రీడలతో ఉల్లాసం..


షటిల్ కోర్టును ప్రారంభిస్తున్న జడ్జి అరుణకుమారి

సత్తుపల్లిటౌన్: ఉద్యోగ విధి నిర్వహణ నుంచి ఉల్లాసం పొందేందుకు క్రీడలు ఎంతగానో దోహదపడతాయని సత్తుపల్లి సీనియర్ సివిల్ జడ్జి పి.అరుణకుమారి అన్నారు. సత్తుపల్లి కోర్టు ప్రాంగణంలో బుధవారం షటిల్‌కోర్టును జూనియర్ సివిల్‌జడ్జి ఎస్‌కె.ఆయేషాసరీనతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోర్టు సూపరింటెండెంట్ రవికుమార్, న్యాయవాదులు బుజ్జీసాహెబ్, లక్ష్మణ్‌రావు, బాష, కిరణ్మయి, ప్రసాద్‌రెడ్డి పాల్గొన్నారు.

నర్సరీ పనులు పారదర్శకంగా నిర్వహించాలి


నర్సరీలో పరిశీలిస్తున్న డీఆర్డీఏ ఏపీడీఓ శ్రీదేవి

వైరారూరల్: పల్లె ప్రకృతి వనాలలో ఏర్పాటు చేసిన నర్సరీ నిర్వాహణ పనులను పారదర్శకంగా నిర్వహించాలని డీఆర్డీఏ ఏపీడీఓ శ్రీదేవి సూచించారు. మండలంలోని పాలడుగు గ్రామంలో నర్సరీలను పరిశీలించి పలు సూచనలు చేశారు. నర్సరీలో పగిలిన వాటర్ ట్యాంక్‌ను తొలగించి కొత్తది ఏర్పాటు చేసి మొక్కలను నీరు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం ఉపాధి హామీ పనుల వివరాలపై ఆరా తీశారు. సర్పంచ్ శీలం రమాదేవి, ఏపీఓ అనురాధ, ఈసీ కృష్ణ, పంచాయతీ కార్యదర్శి కుమార్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలు కొనసాగిస్తాం..


కల్యాణలక్ష్మి చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్

కొణిజర్ల: ఎన్ని కష్టాలు ఎదురైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు సంక్షేమ పథకాలు తమ ప్రభుత్వం కొనసాగించి తీరుతుందని వైరా ఎమ్మెల్యే మాళోత్ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం కొణిజర్ల తహసీల్దార్ కార్యాలయంలో 24 మందికి మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. తహసీల్దార్ తఫజల్ హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోసు మధు, కొణిజర్ల సర్పంచ్ సూరంపల్లి రామారావు, ఎంపీడీఓ కె మహేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

పరిటాల రవికి నివాళి..

వైరా: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి పరిటాల రవి వర్థంతి సందర్భంగా వైరా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పరిటాల రవి చిత్రపటానికి ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ పూలమాలలు వేసి నివాళులర్పించి అల్పాహారం అందించారు. అనంతరం కాంగ్రెస్ నాయకుడు కట్ల సంతోష్ ఇంటికి వెళ్లి తేనీటి విందులో పాల్గొన్నారు. టీపీసీసీ కార్యదర్శి కట్ల రంగారావు, మండలాధ్యక్షుడు శీలం వెంకటనర్సిరెడ్డి, నాయకులు ఏదునూరి సీతారాములు, పొదిలి హరినాథ్, బొళ్ల గంగారావు, పల్లపు కొండలు, వీరబాబు, పాణెం భాస్కర్, కంభంపాటి సత్యనారాయణ, రామకృష్ణ, రత్నం పాల్గొన్నారు.

పోడుకు పట్టాలిచ్చిన ఘనత కాంగ్రెస్‌దే

కారేపల్లి: పోడుభూములు సాగుచేస్తున్న గిరిజన రైతులకు పోటు పట్టాలు ఇచ్చి హక్కు కల్పించిన ఘనత దివంగత వైఎస్సార్‌దేనని ఎమ్మెల్యే మాలోతు రాందాస్‌నాయక్ అన్నారు. మండలంలోని అప్పాయిగూడెం రైతు వేదికలో కల్యాణలక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కారేపల్లి, కొణిజర్ల, ఏన్కూర్ మండలాల్లో పోడు హక్కు కల్గి ఉన్న స్వంతంగా బోరు, కరెంట్ వేసుకునే వెసులుబాటు లేదని, దీని పై ఉన్నతాధికారులతో తీవ్రంగా చర్చిస్తున్నట్లు తెలిపారు. ఎంపీపీ మాలోతు శకుంతల, జెడ్పీటీసీ వాంకుడోతు జగన్, ఎంపీడీఓ చంద్రశేఖర్, నాయిబ్ తహశీల్దార్ లక్ష్మి, సర్పంచ్ అజ్మీర అరుణ, ఎంపీటీసీ ఇమ్మడి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం

కొణిజర్ల: మండలంలోని తీగలబంజరలో పశు వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ షేక్ అఫ్జల్‌బీ, జెడ్పీటీసీ పోట్ల కవిత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ కార్య నిర్వహణాధికారి డాక్టర్ కిషోర్ ఆధ్వర్యంలో పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పశు వైద్యాధికారి శ్రీనివాస్, యుగంధర్, అనూష, గోపాలమిత్ర సూపర్‌వైజర్ లక్ష్మణాచారి, గోపాలమిత్రలు రాజశేఖర్, నరసింహారావు, తులశీరామ్ పాల్గొన్నారు.

చింతకాని: మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో నిర్వహించిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సర్పంచ్ రాసాల సాంబలక్ష్మి ప్రారంభించారు. పశు సంవర్ధక శాఖ వైరా సహాయ సంచాలకుల కిషోర్ ఎంపీటీసీ మార్గం కొరివీరమ్మ, ఉపసర్పంచ్ మార్గం రమాదేవి, పశువైద్యాధికారి డాక్టర్ రామ్‌జీ, గోపాలమిత్రలు, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కారేపల్లి: మండల పరిధిలోని పాతకమలాపురం గ్రామంలో వైద్య ఆరోగ్య శాఖ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని నిర్వహించారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రచారం

కారేపల్లి: వికాసిత భారత్ పేరుతో ప్రత్యేక ప్రచార రథం ద్వారా పాతకమలాపురం గ్రామంలో కేంద్ర ప్రభుత్వ పథకాల పై ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గుగులోతు పద్మామంగ్యా, వీఏఓ అధ్యక్షురాలు కొత్త మంగతాయి, కార్యదర్శి అజ్మీర రోజా, ఎఎస్ఎం ధరావత్ కళావతి, విజయ, అంగన్‌వాడీ టీచర్ అనసూయ, కొత్త వెంకటేశ్వర్లు, కొడిమళ్ల నాగేశ్వరరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తల్లాడ: మండలంలోని గొల్లగూడెం గ్రామంలో బుధవారం కేంద్ర ప్రభుత్వ పథకాలపై వికసిత యాత్రలో భాగంగా అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీజీవీబీ మేనేజర్ శివ సతీష్, బీజేపీ మండలాధ్యక్షుడు ఆపతి వెంకటరామారావు, యువమోర్చా మండలాధ్యక్షుడు ఎల్లంకి సుధాకర్, కార్యదర్శి చిలుకూరి యాకయ్య, కో ఆర్డినేటర్ శ్రీనివాసరావు, సాయి, బాబు పాల్గొన్నారు.

ఆర్టీసీకి డ్రైవర్లే వెన్నెముక


మధిర: ఉత్తమ డ్రైవర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న అధికారులు


సత్తుపల్లిటౌన్: సత్తుపల్లి డిపోలో..

మధిర: టీఎస్‌ఆర్టీసీ మధిర డిపోలో డ్రైవర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మధిర టౌన్ ఎస్‌ఐ రాజేష్ పాల్గొని మాటాడగా డిపో ట్రాఫిక్ ఇన్‌చార్జ్ రవిబాబు, జీవి రావు, కెవి రెడ్డి, పూనాటి వెంకటేశ్వర్లు, శ్రీనివాసరావు, పీఎన్ రావు, సెక్యూరిటీ, ఆఫీస్, గ్యారేజ్ సిబ్బంది, సూపర్వైజర్లు, డ్రైవర్లు, కండక్టర్లు, ప్రయాణికులు పాల్గొన్నారు.

సత్తుపల్లిటౌన్: ఆర్టీసీకి డ్రైవర్లు వెన్నుముక వంటి వారని సత్తుపల్లి ఎస్సై కుశకుమార్ అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో విధులకు హాజరయ్యే డ్రైవర్లకు అధికారులు పుష్పగుచ్ఛాలు ఇచ్చి అభినందనలు తెలిపారు. ప్రమాదరహిత డిపోగా సత్తుపల్లి ఆర్టీసీ డిపోను తీర్చిదిద్దాలని అసిస్టెంట్ మేనేజర్ పి.విజయశ్రీ కోరారు. ఎంఎఫ్ సాహితీ, సూపర్‌వైజర్లు విడి రెడ్డి, కాంతారావు, ప్రభాకర్, తిరుపతయ్య, చిన్నప్పరెడ్డి, జగన్నాథం, రామ్‌కుమార్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

తుమ్మల నివాళి


నివాళులర్పిస్తున్న మంత్రి తుమ్మల

సత్తుపల్లిరూరల్: మండలంలోని బేతుపల్లిలో ఇటీవల మృతి చెందిన నరుకుళ్ల లక్ష్మీనారాయణ చిత్రపటానికి బుధవారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు.

16న దేశవ్యాప్త సమ్మె


మాట్లాడుతున్న రామాంజనేయులు

మధిర: కేంద్ర ప్రభుత్వ కార్మిక, రైతాంగ, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఫిబ్రవరి 16న దేశవ్యాప్తంగా నిర్వహించే పారిశ్రామిక సమ్మె, గ్రామీణ బంద్‌ను విజయవంతం చేయాలని ఏఐటీయూసీ ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు పిలుపునిచ్చారు. మధిర పట్టణంలోని సీఐటీయూ కార్యాలయంలో బుధవారం అఖిలపక్ష కార్మిక సంఘాల సమావేశం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పరిపాలనా అధికారాలను పూర్తిగా దుర్వినియోగం చేస్తుందని ఆరోపించారు. సీఐటీయూ జిల్లా కార్యదర్శి శీలం నరసింహారావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు కోరంపల్లి చంటి, మల్లాది హనుమంతరావు, చెరుకూరి వెంకటేశ్వరరావు, బెజవాడ రవిబాబు, ఆనందరావు, పెరుమాళ్ళపల్లి ప్రకాష్ రావు, మైలవరపు శ్రీలక్ష్మి, మందా సైదులు, వడ్రాణపు మధు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాలను సాధించండి..


సత్తుపల్లి: ప్రతిభా పురస్కారాలు అందుకున్న విద్యార్థులతో ఎమ్మెల్యే రాగమయి, తదితరులు

సత్తుపల్లి: క్రమశిక్షణతో చదువుల్లో రాణించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అన్నారు. చరిత్ర పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో గత విద్యాసంవత్సరం ఇంటర్ ఫలితాలలో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించిన దాసరి సిరికి చరిత్ర ప్రతిభ పురస్కారంతో పాటు రూ.3వేల నగదును బుధవారం అందించి అభినందించారు. అదే విధంగా రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన టి.విషయ, ఎం.మౌనిక, టి.అంజలిలకు జిల్లా స్థాయి పురస్కారాలు అందించారు. సుల్తానా రజియా, కొచ్చర్ల శ్రీనివాసరావు, బాలికల కళాశాల ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, అధ్యాపకులు విజయలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

ఫౌండేషన్‌కు చేయూత

సత్తుపల్లిరూరల్: సత్తుపల్లి పట్టణంలో ఆర్‌కే ఫౌండేషన్ రాధాకృష్ణకు దాతల సహకారంతో సమకూరిన రూ.30,110లను బుధవారం యువసేవ సమితి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి అందించారు. డాక్టర్ మట్టా దయానంద్, యువసేవాసమితి వ్యవస్థాపకులు జొన్నలగడ్డ రాజు, పింగళి సామ్యూల్, ఎండి.కమల్‌పాషా, సొసైటీ ఉపాధ్యక్షుడు గాదె చెన్నారావు, సమితి సభ్యులు ప్రిన్స్ కేశవరెడ్డి, శ్రీనివాసరాజు, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

వైద్యాధికారిపై చర్యలు తీసుకోవాలి

కల్లూరు రూరల్: విధి నిర్వహణలో, నిధుల వినియోగంలో అక్రమాలకు పాల్పడుతున్న కొత్తగూడెం జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ శిరీషపై చర్యలు తీసుకోవాలని ఎల్‌హెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు. బుధవారం కల్లూరు మండలం సంధ్యా తండాలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రాజ్యాంగబద్ధమైన హక్కులను ప్రశ్నిస్తే రాష్ట్ర అధ్యక్షుడు గుగులోత్ రమేష్ నాయక్‌పై కేసు నమోదుచేశారని ఆరోపించారు. కృష్ణానాయక్, నందనాయక్, వీరన్ననాయక్, బాలునాయక్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

సమస్యలపై పోరాటం

సత్తుపల్లిరూరల్: సింగరేణి క్వార్టర్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ పోరాడుతుందని సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ అన్నారు. సత్తుపల్లి పీవీ నర్సింహారావు సింగరేణి క్వార్టర్స్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులు బుధవారం ఏఐటీయూసీలో చేరారు. ఈ సందర్భంగా నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ, సూర్యప్రకాష్, వెంకటేశ్వరరావు, యోబు, కార్యదర్శి స్రవంతి, బి.రమేష్, సారమ్మ, శకుంతల, అనిల్‌కుమార్, సిహెచ్ వీర్రాజు, ఎం.జములమ్మ పాల్గొన్నారు.

ప్రశంసా పత్రాలు అందజేత

ఎర్రుపాలెం: ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోను ప్రజల్లోకి తీసుకెళ్లి మధిర నియోజకవర్గంలో ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచిన మండలానికి చెందిన కూరపాటి ప్రవీణ్‌కుమార్, బెజ్జం శ్రీకాంత్‌లకు బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో పార్టీ రాష్ట్ర కమిటీ ఇన్‌చార్జ్ దీపాదాస్ మున్షి ప్రశంసాపత్రాలను అందజేశారు. వీరిని పలువురు స్థానిక నాయకులు అభినందించారు.

అవగాహన

కల్లూరు: కల్లూరులో బుధవారం పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో కమ్యూనిటీ పోలీసింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. హెడ్ కానిస్టేబుల్ కె శ్రీనివాసరావు, కానిస్టేబుళ్లు బి.శ్రీను, విజయకాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బాలికా దినోత్సవం

జాతీయ బాలికా దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో అవగాహన సమావేశాలు, పలు కార్యక్రమాలు నిర్వహించారు. పౌష్టికాహారం, రక్షణ, మంచి, చెడు స్పర్శలపై తల్లిదండ్రులతో పాటు విపులంగా వివరించారు. బాల్య వివాహాలు, బాలికల హక్కులపై అవగాహన కల్పించారు. – సాక్షి నెట్‌వర్క్


ఎర్రుపాలెం: బనిగండ్లపాడులో ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, బాలికలు


కొణిజర్ల: కస్తూర్బా పాఠశాలలో బాలికలతో ప్రతిజ్ఞ చేయిస్తున్న ఐసీడీఎస్ అధికారులు


వైరారూరల్: గొల్లపూడిలో బాలికల ఎత్తు కొలతలు తీసుకుంటున్న అంగన్వాడీ సిబ్బంది


మధిర: అవగాహన కల్పిస్తున్న జ్యోతి కుమారి


సత్తుపల్లిటౌన్: బాలికలకు అవగాహన కల్పిస్తున్న న్యాయవాది విజయ్‌కుమార్


కల్లూరు రూరల్: బత్తులపల్లిలో విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


పెనుబల్లిలో..